కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో.. టమాట 15, పచ్చిమిర్చి 50 , బెండ 40, కాకర 50, దొండ 40, దోస 40, ఆలు 30, చామ 60, కీర 30, బీర 60, వంకాయ 30, గోకర 60, బీన్స్ 70, బీట్‌రూట్ 40, క్యాప్సికమ్ 50, క్యాబేజీ 20, క్యారెట్ 40, చిక్కుడు 70, ఉల్లి 30(కేజీ), ములక్కాయలు (3) 10.

ఉచిత వైద్యశిబిరం

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి తారానగర్‌లో అగర్వాల్ సేవాదళ్, శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బాలాజీ మందిర్ ట్రస్ట్, అగర్వాల్ సేవాదళ్‌ను అభినందించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశంగౌడ్, రఘునాథ్‌రెడ్డి, పాండు ముదిరాజ్, నరేందర్ బల్లా,అశోక్, రాజు, పురుషోత్తం తివారి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి తారానగర్‌లో జిల్లెళ్లమూడి అమ్మ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లంక పార్థసారధి, శ్రీనివాసరావు, మురళి, ఆచార్య పమ్మి పవన్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.

నమో.. నారాయణీయం





మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ప్రొఫెసర్ భాగవతుల సేతురాం ఆధ్వర్యంలో ప్రముఖ కూచిపూడి నాట్యగురువు భాగవతుల రామకోటయ్య శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను నిర్వహించారు. అడుగులు, కౌతం, రామాయణశబ్దం, జనుతశబ్దం, తరంగం , భామాకలాపంను కళాకారులు లక్ష్మీభావన, శ్రీకృతి, ధన్యశ్రీ, శివాంజలి, శృతి, అన్విక, వైష్ణవి, చార్వి ప్రదర్శించారు.

అన్నమయ్యపురంలో..

అన్నమయ్యపురంలో ఆదివారం నృత్యప్రియ డ్యాన్స్ అకాడమీ గురువు స్వప్నకృష్ణమోహన్ శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శన ఇచ్చారు. దశావతారశబ్దం, వసంత స్వరజతి, నారాయణీయం, శివతాండవం ,హనుమాన్ చాలీసా తదితర అంశాలను కశ్వి, హన్షిత, జాన్వి, యశస్విని, నిత్య, తేజస్వి, భవ్య, ఆద్య, హంసిని, తన్వి ప్రదర్శించారు.

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

మణికొండ: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి వనరులు పెరగటం లేదని, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుని నీటి సమస్యను అధిగమించవచ్చని స్పీడ్ ఎన్‌జీఓ అధ్యక్షుడు నందీశ్వర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్సార్ సెక్రటేరియట్ కాలనీలో నీటి వాడకం-పొదుపు, ఇంకుడు గుంతల ఏర్పాటు ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే మున్సిపాలిటీల్లో బోరు వేయాలంటే వెయ్యి అడుగులు లోతు ఉందన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాలనీ సభ్యులు సత్యనారాయణ, నాగేంద్రప్రసాద్, పరమేశ్వర్, మహబూబ్‌బాషా, రాజేష్‌కుమార్‌లతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఐనోల్ గ్రామానికి చెందిన రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని వైద్యచికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసీ పత్రాలను రాములు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆదివారం అందచేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

జీఐఎల్‌టీలో లెక్చరర్ పోస్టులు భర్తీ

రాయదుర్గం: తెలంగాణ రాష్ట్రంలో లెదర్ టెక్నాలజీలో ఏకైక పాలిటెక్నిక్ కళాశాలగా రాయదుర్గం గవర్నమెంట్ లెదర్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్(జీఐఎల్‌టీ) కొనసాగుతోంది. ఈ జీఐఎల్‌టీలో గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న ఐదు లెక్చరర్ పోస్టులను ఎట్టకేలకు ప్రభుత్వం టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేసింది. జీఐఎల్‌టీలో 15 మంది లెక్చరర్లు, ప్రిన్సిపల్ ఉన్నారు. ఇటీవలే భర్తీ చేసిన ఐదు పోస్టులలో ఎఫ్‌డీడీఐ హైదరాబాద్ నుంచి ముగ్గురు పూర్వ విద్యార్థులకు లెక్చరర్లుగా అవకాశం కల్పించారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

మియాపూర్: మియాపూర్ ముజాఫర్ అహ్మద్‌నగర్‌లో ఎంసీపీఐయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదంశెట్టి రమేష్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత భగత్‌సింగ్ అడుగుజాడల్లో నడవాలన్నారు.

'వన్ నేషన్-వన్ ఎలక్షన్'పై అవగాహన కల్పించాలి

బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కన్వీనర్ అశోక్



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అశోక్, పార్టీ నాయకులు

రాయదుర్గం: ప్రజల్లో 'వన్ నేషన్- వన్ ఎలక్షన్' అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని బీజేపీ వన్ నేషన్- వన్ ఎలక్షన్ రంగారెడ్డి అర్బన్ జిల్లా కన్వీనర్ బి.అశోక్ సూచించారు. నానక్‌రాంగూడలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం గచ్చిబౌలి డివిజన్ నాయకులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా నిర్వహించడం వల్ల ఖర్చు పెరుగుతోందని అందుకే దేశవ్యాప్తంగా పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తే ఎన్నికల నిర్వహణ వ్యయం గణనీయంగా తగ్గుతుందని వివరించారు. ఒకేసారి ఎన్నికలు ముగిస్తే ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో పాలనపై దృష్టి కేంద్రీకరించడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ గెలుపే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలు, నాయకులకు సముచిత స్థానం కల్పించే పార్టీ బీజేపీయేనని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు శివాసింగ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బబ్లూసింగ్, కిషన్, గోపాల్, ఉమేష్, సంకేష్‌సింగ్, సతీష్‌సింగ్, హర్పాల్‌సింగ్, విశ్వనాథ్, ఉదయలక్ష్మీ, కవిత తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



మియాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్: శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్, చందానగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్, రెడ్డి కాలనీ, హెచ్‌ఎంటీ స్వర్ణపురి, దీప్తిశ్రీనగర్, శాంతినగర్, కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్, వేముకుంట, సత్య ఎన్‌క్లేవ్ కాలనీలో రూ.3కోట్ల49లక్షల80వేలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్‌రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మల్లన్న సేవలో ఎమ్మెల్యే

చందానగర్: చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం మల్లన్నస్వామి కల్యాణ మహోత్సవంను వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గాంధీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, నాగరాజు, వెంకటేష్, రాజశేఖర్‌రెడ్డి, నరేందర్ బిల్లా, సత్తయ్య, రాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

పటాన్‌చెరు టౌన్: దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ అన్నారు.ఆదివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని హిందూ సమాజ సేవ నవయువక్ సంఘం ఆధ్వర్యంలో శాంతినగర్ కాలనీలో గల శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయంలో 24 గంటల హరి కీర్తన భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

నేడు ఇఫ్తార్ విందు

పటాన్‌చెరు టౌన్: రంజాన్ మాసం పురస్కరించుకొని సోమవారం సాయంత్రం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 25 సంవత్సరాలుగా. ప్రతి ఏటా ముస్లిం సహోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులందరూ హాజరవ్వాలని కోరారు.

మత్తుపదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ఆల్విన్‌కాలనీ: డ్రగ్స్, గంజాయితో యువత పక్కదారి పడుతున్నారని, కాలనీ పరిసర ప్రాంతాల్లో మత్తుపదార్థాలు విక్రయించేవారిపై చర్యలు తీసుకోవాలని పాపిరెడ్డినగర్‌వాసులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పాపిరెడ్డినగర్ శివాలయం ప్రాంగణంలో జగద్గిరిగుట్ట పోలీసులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ నర్సింహులు, సబ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌లు హాజరయ్యారు. సీఐ నర్సింహులు మాట్లాడుతూ కాలనీల్లో మత్తుపదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నేరాల కట్టడికి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కాలనీలో స్వచ్ఛంద సంస్థలతో యువతకు ఉపాధి కలిగేలా శిక్షణ శిబిరాల ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. కాలనీలో పెట్రోలింగ్ చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో కాలనీవాసులు భగవంత్‌రెడ్డి, ధర్మారావు, శంకర్‌రెడ్డి, రాజు, కి రణ్, వెంకటేశ్, చారి, బాల్‌రెడ్డి, శ్రీలత, ప్రభావతి తదితరులు ఉన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి శాంతినగర్‌లోని భారత్ వికాస్ పరిషత్‌లో ఆదివారం వేద ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో భాగవత సప్తాహం నిర్వహించారు. అనంతరం వెంకటచార్యులు రచించిన తెలుగు నూతన సంవత్సరం విశ్వావసు నామ సంవత్సర పంచాగంను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సముద్రాల వేణుగోపాలచార్యులు, హనుమంతరావు, అష్టావధాని కులశేఖరచార్యులు, కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, నర్సింహాచార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

వెంకటపాపయ్యనగర్ అధ్యక్షుడిగా జనార్దన్‌రావు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ వెంకటపాపయ్య నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా జూపల్లి జనార్దన్‌రావును కాలనీవాసులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జనరల్ సెక్రటరీగా దేవేందర్‌రావు, కోశాధికారిగా నర్సింహులు ఎన్నికయ్యారు.

